

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , సోమవారం 23-02-2026 సంపుటి :02 సంచిక : 136 పేజీలు :04 వెల : 3.00





# చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం

# రైతుబంధు ఎగ్గొట్టారు



**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాక్షస పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం నుంచి రాష్ట్రంలోని బీజేపీ నేతలందరినీ ఎందుకు హౌస్ అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. తనను కూడా నిన్నటి నుంచి గృహ నిర్బంధం చేశారని ఫైర్ అయ్యారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణా రెడ్డిపై దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రాన్ని పాలించడం సీఎం రేవంత్‌కు చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. కామారెడ్డి ఘటనపై విచారణ లేదని.. దాడికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహించారు.

2 లో




వాషింగ్టన్/ న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ప్రపంచదేశాలపై విధించిన 10శాతం సుంకాలను 15శాతానికి పెంచుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించారు. అదనపు సుంకాలను రద్దు చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అంతేకాదు వివిధ న్యాయ, చట్టబద్ధమైన మార్గాల్లో మరిన్ని సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు.ట్రంప్ అడ్డగోలు అదనపు సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం రద్దు చేయడంతో.. అంతకుముందటి పాత సుంకాలు తిరిగి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. వెంటనే పాత యాంటీ డంపింగ్, కౌంటర్ వెయిలింగ్, జాతీయ భద్రత సుంకాలను 10శాతానికి పెంచారు. మరునాడే దీనిని 15శాతానికి పెంచుతున్నట్టు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. “అమెరికా సుప్రీంకోర్టు నిన్న ఇచ్చిన అమెరికా వ్యతిరేక, హాస్యాస్పదమైన తీర్పును క్షుణ్ణంగా, లోతుగా సమీక్షించి ఒక నిర్ణయం తీసుకున్నాను.

2 లో

తెలంగాణ
జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం

**ములుగు , ఫిబ్రవరి 22 :**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహరిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చౌకబారు విమర్శలు చేయొద్దని హితవు పలికారు. అక్కడ సెటిల్ అయిన వారికి తామెందుకు సహకరిస్తామని ప్రశ్నించారు. ఇవాళ(ఆదివారం) ములుగు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తుపాకులగూడెం దేవాదుల ప్రాజెక్టుని సందర్శించారు. దేవాదుల పనుల పురోగతిపై అధికారులతో సీఎం రేవంత్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పక్క రాష్ట్రాల వారితో చర్చించి తెలంగాణ నీటి హక్కులు కాపాడుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు విలువైన సూచనలిస్తే స్వీకరిస్తామని చెప్పుకొచ్చారు.
ఓటేయకపోవడం ప్రజలదే తప్పు అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గోదావరి నది జలాలపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చిద్దామన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేద్దామంటే నిధుల కొరత వచ్చిందని ప్రస్తావించారు. రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు.త్వరలోనే అన్ని నిధులనూ విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు 2001లో రూ.6వేల అంచనాతో మొదలై.. రూ.18,500 కోట్లకు అంచనాలు పెరిగాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం మహా అద్భుతం అన్నారని.. తాము వచ్చినప్పటి నుంచి ఒక్క చుక్క ఎత్తిపోయలేదని చెప్పుకొచ్చారు. అయినా దేశంలోనే



అత్యధిక వరి ఉత్పత్తి జరిగిందని అన్నారు. ప్రాజెక్టులు, నీళ్లపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలంతా జ్ఞానవంతులమని తాము చెప్పడం లేదని.. మీరు సూచనలు చేస్తే తీసుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేయకుండా ఉపయోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. ఒక్క కాళేశ్వరం పైనే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు.కృష్ణా జలాలపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చాం..గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కృష్ణా జలాల తరలింపు అంశంపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు నీళ్లు, నిధులు బాగానే ఉన్నాయని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే.. వివాదాలే ఉండేవి కావని చెప్పుకొచ్చారు. 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే సమస్యే ఉండేది కాదని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. రూ.6 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన దేవాదుల.. ఇవాళ రూ.18 వేల కోట్ల వ్యయానికి చేరిందన్నారు. ప్రాజెక్టుల కోసం భూసేకరణకు నిధుల కొరత ఉందన్నారు. భూ సేకరణ కోసం నిధులు వెతుక్కునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు.భూసేకరణ కోసం రూ.600 కోట్లు మంజూరు చేస్తాం..జూన్ 2వ తేదీ లోపల భూసేకరణ కోసం రూ.600 కోట్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో పై అన్ని అంచనాలనూ ప్రభుత్వం ముందు ఉంచి ఆమోదం తీసుకోవాలని తెలిపారు. మార్చిలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంచనాలకు ఆమోదిస్తామన్నారు. నెలలోపే దేవాదుల పంప్ రిపేర్ చేయాలని అధికారులని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, అధికారులతో దేవాదులపై కమిటీ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. అన్ని ప్రాజెక్టుల భూ సేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని వివరించారు. రామప్ప చెరువు నుంచి జంపన్న వాగుకు నీరు అందించే ప్రణాళికపై నివేదిక ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరిహారం గ్రీన్ ఛానల్‌లో నిధులు మంజూరు చేస్తామని.. భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగడానికి వీలు లేదని పేర్కొన్నారు.

# సుంకాలు 15 శాతం

మరునాడే దీనిని 15శాతానికి పెంచుతున్నట్టు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. "అమెరికా సుప్రీంకోర్టు నిన్న ఇచ్చిన అమెరికా వ్యతిరేక, హాస్యాస్పదమైన తీర్పును క్షుణ్ణంగా, లోతుగా సమీక్షించి ఒక నిర్ణయం తీసుకున్నాను. దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటూ వస్తున్న(నేను అధ్యక్షుడిని అయ్యే వరకు) ప్రపంచ దేశాలపై నిన్న వేసిన 10% టారి?ఫను 15శాతానికి పెంచుతున్నాను. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. కొన్ని నెలల్లో న్యాయ, చట్టపరమైన మరిన్ని కొత్త టారి?ఫలను మా ప్రభుత్వం అమల్లోకి తెస్తుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.
అమెరికా వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 ప్రకారం ఆ దేశ అధ్యక్షుడికి ప్రపంచంలోని ఏ దేశంపై అయినా గరిష్ఠంగా 15శాతం వరకు దిగుమతి సుంకాలు విధించే అధికారం ఉంది. ట్రంప్ శుక్రవారం ఈ చట్టం ప్రకారమే 10శాతం సుంకాలు వేశారు. శనివారం వెసులుబాటును పూర్తిగా వినియోగించుకుంటూ 15శాతానికి పెంచారు. ఇక ఇదే చట్టంలోని 201, 301 సెక్షన్లు, టారి?ఫల చట్టంలోని 338వ సెక్షన్, వాణిజ్య విస్తరణ చట్టం-1962లోని సెక్షన్ 232 కింద కూడా సుంకాలు విధించేందుకు అవకాశం ఉంది. అయితే అవి అధ్యక్షుడి విచక్షణాధికారం మేరకు గంపగుత్తగా వేయడానికి వీల్లేదు. ఒక అధ్యయనం చేయించి.. నిర్ణీత ఉత్పత్తులతో దేశంలో వ్యాపారాలు, పరిశ్రమలకు ఇబ్బంది అని తేల్చి.. అందుకు అనుగుణంగా సుంకాలు వేయవచ్చు. ఇందుకోసం కొంత సమయం పడుతుంది. మరికొన్ని నెలల్లో కొత్తగా సుంకాలు వేస్తామని ట్రంప్ చేసిన ప్రకటన.. ఈ చట్టాల్లోని సెక్షన్ల ప్రకారం అధ్యయనాలు, చర్యలు చేపట్టేందుకేనని అమెరికా వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి.భారత్ సహా మొత్తం ప్రపంచ దేశాల దిగుమతులపై అమెరికా సుంకాలు 15శాతంగా ఉండనున్నాయి. భారత్ సహా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకున్న/సిద్ధమైన దేశాలన్నింటికీ కూడా ప్రస్తుతానికి ఇదే వర్తించనుంది. సదరు ఒప్పందంలో టారిఫ్ శాతం ఎంత ఉన్నా కూడా ప్రస్తుతం తాత్కాలికంగా 15% సుంకాలకు మారుతాయని వైట్‌హౌజ్ వర్గాలు తెలిపాయి. ఉదాహరణకు భారత వస్త్రాలపై పాత సుంకాలు 7-9 శాతం వరకు ఉండగా ఇప్పుడు 15శాతంగా ఉంటాయి. అయితే ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 50%, పలు రకాల వాహన విడిభాగాలపై ఉన్న 25 ప్రత్యేక టారి?ఫలు మాత్రం యధావిధిగా కొనసాగుతాయి. కాగా, అదనపు సుంకాలను సుప్రీంకోర్టు కొట్టివేసినా 2026లో తాము అంచనా వేసుకున్న మేరకు టారి?ఫల ఆదాయం సమకూరుతుందని అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. వాణిజ్య చట్టంలోని సెక్షన్ 122 కింద విధించిన 15శాతం సుంకంతోపాటు 232, 301 సెక్షన్ల కింద విధించబోయే సుంకాలు దీనికి దోహదం చేస్తాయని వెల్లడించారు.

# ఢిల్లీకి కప్పం కట్టడానికి రైతుబంధు ఎగ్గొట్టారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 :**
సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాక్షస పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం నుంచి రాష్ట్రంలోని బీజేపీ నేతలందరినీ ఎందుకు హౌస్ అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. తనను కూడా నిన్నటి నుంచి గృహ నిర్బంధం చేశారని ఫైర్ అయ్యారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణా రెడ్డిపై దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రాన్ని పాలించడం సీఎం రేవంత్‌కు చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. కామారెడ్డి ఘటనపై విచారణ లేదని.. దాడికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహించారు.బీజేపీ నేతలపై అరాచకాలు చేస్తున్నారని ఏలేటి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలనా నడుస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచారని సీఎం విర్రవీగుతున్నారని ఆగ్రహించారు. ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని.. అప్పుడు ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో ఫామ్‌హౌస్‌లో నడిచే క్యాబినెట్ మీటింగ్‌లు.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌లో ఢిల్లీలో



జరుగుతున్నాయని సెటైర్లు వేశారు. త్వరలో జరిగే ఎన్నికల కోసం ఢిల్లీకి కప్పం కట్టేందుకు.. సీఎం రేవంత్ రైతు భరోసా డబ్బులు ఎగ్గొటాలని చూస్తున్నారని ఆరోపించారు.ఫీ రీయింబర్స్‌మెంట్‌కు డబ్బులు ఎందుకు కట్టడం లేదని ఏలేటి ప్రశ్నించారు. ఈనెల 10న రిజర్వ్ బ్యాంక్ నుంచి తెచ్చిన రూ.9 వేల కోట్లను ఏం చేశారని నిలదీశారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి ఢిల్లీకి కప్పం కట్టడం లేదా.? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఖీ=దీవీ పరిధి దాటి మరీ అప్పులు తెచ్చి కూడా రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కుంభకోణాల కోసం ఈ రాష్ట్రం నడుస్తోందని షాకింగ్ కామెంట్స్ చేశారు. రేపు జరిగే క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుని రైతుబంధు, ఫీ రీయింబర్స్‌మెంట్, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనెఫిట్స్ ఇవ్వాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.




## తన కొడుకుకు రూ.4కోట్ల విలువైన
# గిఫ్ట్ ఇచ్చిన హార్దిక్ పాండ్య

టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య.. తన కొడుకు అగస్త్యకు ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. దీని విలువ సుమారు రూ.4కోట్లు ఉంటుందని అంచనా. ముంబైలోని ఓ కార్ల షోరూమ్ అగస్త్యకు కారు కీని అందించింది.ఇంటర్నెట్ డెస్క్: టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య నిత్యం ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తుంటాడు. తాజాగా అతడు చేసిన పని ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తన కొడుకుకు హార్దిక్ పాండ్య ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. ఐదేళ్ల అగస్త్యకు ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారును గిఫ్ట్‌గా అందించాడు. దీని విలువ సుమారు రూ.4కోట్లు ఉంటుందని అంచనా. ముంబైలోని ఓ కార్ల షోరూమ్ అగస్త్యకు కారు కీని అందించింది. అయితే ఈ సమయంలో అగస్త్య తల్లి, హార్దిక్ పాండ్య మాజీ భార్య నటాషా పక్కనే ఉండటం విశేషం.దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అయితే 2020లో నటాషాను హార్దిక్ పాండ్య పెళ్లి చేసుకున్నాడు. 2024లో విడాకులు తీసుకున్నట్లు ఇరువురు ప్రకటించారు. అధికారికంగా విడిపోయిన తర్వాత కూడా హార్దిక్-నటాషా జంట తమ కుమారుడి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు. కో పేరెంటింగ్‌లో వారు చూపుతున్న సమన్వయం నెటిజన్లను మెప్పిస్తోంది. ఇదిలా ఉండగా.. ఇటీవల హార్దిక్ తన వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభించిన విషయం తెలిసిందే. మోడల్ మహికా శర్మతో రిలేషన్‌లో ఉన్నట్టు పాండ్య అధికారికంగా వెల్లడించాడు. మరోవైపు నటాషా కూడా తన ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి మళ్లీ లైమ్‌లైట్‌లోకి వస్తోంది.




# గెలిచారు-చరిత్ర సృష్టించారు



ఆల్‌రౌండ్ షో ప్రదర్శించిన భారత మహిళలు ఆస్ట్రేలియాపై 2-1తో టీ20 సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించారు. శనివారం ఇక్కడ జరిగిన మూడో, ఆఖరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన 17 పరుగులతో...

అడిలైడ్: ఆల్‌రౌండ్ షో ప్రదర్శించిన భారత మహిళలు ఆస్ట్రేలియాపై 2-1తో టీ20 సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించారు. శనివారం ఇక్కడ జరిగిన మూడో, ఆఖరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన 17 పరుగులతో ఆతిథ్య జట్టును ఓడించింది. బలమైన ఆస?సపై ఆ దేశంలో మన మహిళలు పొట్టి సిరీస్ సాధించడం 2016 తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మొదట భారత్ 20 ఓవర్లలో 176/6 స్కోరు చేసింది. స్మృతీ మంధాన (55 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82), జెమీమా (59) అర్ధ శతకాలతో అదరగొట్టారు. మంధాన, జెమీమా రెండో వికెట్‌కు 121 పరుగులు జోడించారు. పొట్టి ఫార్మాట్‌లో భారత జట్టుకు రెండో వికెట్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఇక ఛేదనలో ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 159/9 స్కోరుకే పరిమితమై ఓడింది. గార్డ్‌నర్ (57), లిచ్‌ఫీల్డ్ (26), సదర్లాండ్ (14) మినహా అంతా విఫలమయ్యారు. స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్, శ్రీచరణి చెరో మూడు వికెట్లతో కంగారూల పనిబట్టారు. అరుంధతి రెడ్డి రెండు వికెట్లు పడగొట్టింది. స్మృతి మంధాన 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. మల్టీ ఫార్మాట్ సిర?సలో భాగంగా తదుపరి మూడు వన్డేలలో భారత్-ఆసీస్ తలపడనున్నాయి. మొదటి మ్యాచ్ మంగళవారం బ్రిస్బేన్‌లో జరగనుంది.



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక




# ఐటెమ్‌సాంగ్స్ స్పెషలిస్టుగా ముద్ర

‘ఆజ్ కీ రాత్’ అంటూ ఒయ్యారాలుపోయినా... ‘రా నువు కావాలయ్యా’ అంటూ ఒంపుసొంపులతో ఆకట్టుకున్నా... ‘స్వింగ్ జరా’ అంటూ శరీరాన్ని స్ప్రింగులా తిప్పినా... తమన్నాకే చెల్లింది.. అందుకే ఈమధ్య ఐటెమ్‌సాంగ్స్ స్పెషలిస్టుగా ముద్ర వేసుకుంది. మరోవైపు ప్రేమ, బ్రేకప్, వివాదాలతో ఇటీవల తరచూ వార్తల్లో నిలిచిన ఈ బ్యూటీ పంచుకున్న ఆసక్తికర విశేషాలివి..నా దృష్టిలో ప్రత్యేక గీతం అంటే డ్యాన్స్ చేయడం మాత్రమే కాదు. అందులో కూడా భావం ఉంటుంది. దాన్ని అర్థం చేసుకుని ప్రేక్షకులపై ప్రభావం చూపించగలగాలి. కొద్ది సేపు తెరమీద కనిపించినా ప్రేక్షకులను మాయ చేయగలగాలి. అది కూడా ఒక కళే. నిజానికి ప్రేక్షకులు సినిమాను మర్చిపోవచ్చేమో గానీ.. పాటలను కచ్చితంగా గుర్తుంచుకుంటారు. ‘స్త్రీ 2’లో ‘ఆజ్ కి రాత్..’ పాట విడుదలైన తర్వాత చాలామంది నాకు ఫోన్ చేసి మెచ్చుకున్నారు. పదే పదే ఆ పాట వింటున్నట్టుగా చెప్పారు. గత ఏడాది అదే టాప్ సాంగ్. అంటే ఒక పాట ఎంతలా ప్రభావితం చేస్తుందో కదా నటనకు ఎలాంటి ఫిక్స్‌డ్ ఫార్ములా ఉండదు. బుక్‌లో చదివి నేర్చుకునే విషయమూ కాదు. క్లాస్‌రూమ్‌లో కెమెరా యాంగిల్స్, ఎక్స్‌ప్రెషన్స్ కంట్రోల్ నేర్చుకోవచ్చు కానీ ఎమోషన్‌ని నేర్చుకోలేరు. మనం ఎంత గమనిస్తామో, ఎంత ఫీల్ అవుతామో... అదే నటనలో గాఢతను తీసుకొస్తుంది. ప్రేమ, ఆనందం, బాధ, వైఫల్యం... ఇవన్నీ నిజంగా అనుభవించినప్పుడే స్క్రీన్ మీద సరిగ్గా చూపగలం. జీవితంలో ప్రతీ



అనుభవమూ ఒక పాఠమే. అవే సన్నివేశాలు సహజంగా వచ్చేలా చేస్తాయి. ఇప్పటిదాకా అన్ని భాషల్లో కలిపి సుమారు తొంభై సినిమాలు చేశాను. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ప్రతీ సినిమా నుంచి ఏదో ఒకటి నేర్చుకున్నా. ప్రతీ సినిమా తర్వాత ఏ సన్నివేశం ఎలా చేశాను? ఇంకా ఎలా మెరుగుపరుచుకోవాలి? అని ఆలోచిస్తా. ఇప్పటికీ నేర్చుకోవడం ఆపలేదు. ప్రతీ సినిమా ఒక కొత్త ప్రారంభంలా ఉంటుంది. ఇంత దూరం వచ్చానంటే అది ప్రేక్షకుల ప్రేమ వల్లే. ఆ ప్రేమకు నేనెప్పుడూ కృతజ్ఞురాలినే.తెలుగు సినిమానేను పరిశ్రమలోకి వచ్చినప్పుడు సెట్‌లో ఎక్కువగా పురుషులే ఉండేవారు. కెమెరా, లైటింగ్, సాంకేతిక విభాగం... ఇలా అన్నింటా వాళ్లే. ఎక్కడోగానీ మహిళలు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చింది. మహిళలు అనేక విభాగాల్లో కనిపిస్తున్నారు. దర్శకత్వ బృందం, ఆర్ట్, కాస్ట్యూమ్ డిపార్ట్‌మెంట్, నిర్మాణ బాధ్యతలు... ఇలా చాలా విభాగాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెట్‌లో మహిళలు ఎక్కువగా ఉంటే... కొత్తగా వచ్చే అమ్మాయిలు మరింత భద్రతగా, సౌకర్యంగా ఫీలవుతారు.షూటింగ్ ఉందంటే దానికోసం ముందుగా కొంత సన్నద్ధమవుతా. కేవలం మేకప్, కాస్ట్యూమ్ గురించే కాదు... ఒక పాత్ర చేయాలి అంటే ఆ క్యారెక్టర్ మూడ్‌లోకి వెళ్లాలి. అందుకే స్క్రిప్ట్ మళ్లీమళ్లీ చదువుతా. సీన్‌లో ఎమోషన్‌ను అర్థం చేసుకుంటా. చాలాసేపు సెట్‌లో ఉండాలి కాబట్టి... లైట్ స్ట్రెచింగ్స్, బాడీ మూవ్‌మెంట్స్ చేసి శరీరం యాక్టివ్‌గా ఉండేలా చూసుకుంటా. ముఖ్యంగా షూట్‌కి ముందు రోజు కంటినిండా నిద్రపోతా.







# సమంత- ‘మా ఇంటి బంగారం’

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్‌లో నటిస్తూ నిర్మించిన చిత్రం మా ఇంటి బంగారం.సౌత్ స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్‌లో నటిస్తూ నిర్మించిన చిత్రం మా ఇంటి బంగారం . ఓ బేబీ, అలా మొదలైంది చిత్రాల ఫేమ్ నందిని రెడ్డి  దర్శకత్వం వహించారు. సమంత పెళ్లి చేసుకున్న అనంతరం షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది.ఈ నేపథ్యంలో ఇటీవల విడుదల చేసిన టీజర్ ఓ రేంజ్‌లో ఆడియన్స్‌ను ఆకట్టుకుని సినిమా ఎప్పుడు విడుదల అవుతుందా అని ఎదురు చూసేలా క్యూరియాసిటీని పెంచేసింది. అయితే.. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని ప్రకటిస్తూ మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమాను వేసవి సెలవుల దృష్ట్యా మే 15న థియేటర్లకు తీసుకు వస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రమంలో ఆ పోస్టర్ సైతం రిలీజ్ చేశారు.

